క్లుప్తంగా

అమ్మవారి సేవలో కేంద్ర మంత్రి



పెట్రోలియంశాఖ మంత్రి హర్‌దీప్‌సింగ్

తిరుచానూరు(చంద్రగిరి): తిరుచానూరు శ్రీప ద్మావతి అమ్మవారిని కేంద్ర పెట్రోలియంశాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పూరి కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ సూపరింటెండెంట్ శేషగిరి స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం ఆలయ వేద మండపంలో అర్చకులు ఆశీర్వచనం పలుకగా, అధికారులు తీర్థప్రసాదాలను అందజేశారు.

కలెక్టర్‌ను కలిసిన ఆడిట్ అధికారి



కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఆడిట్ అధికారి

తిరుపతి అర్బన్: తిరుపతి, కడప, అన్నమయ్య జిల్లాల ఆడిట్ అధికారి పూర్ణిమ మంగళవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం ఆమె చిత్తూరులో ఆడిట్ అధికారిగా బాధ్యతలు తీసుకున్నారు. ఆమెతో పాటు జిల్లా ఆడిట్ అధికారి జయపాల్ ఉన్నారు.

అసోసియేషన్‌కు కుర్చీల వితరణ



కుర్చీలను అందజేస్తున్న న్యాయవాది గోపి

తిరుపతి లీగల్: తిరుపతి న్యాయవాదుల అసోసియేషన్ సభ్యుడు కె.గోపి తమ కార్యాలయానికి 30 ఎస్‌టైప్ కుర్చీలను మంగళవారం వితరణగా అందజేశారు. మాజీ అధ్యక్షుడు దినకర్, మాజీ ప్రధాన కార్యదర్శి హరనాథనాయుడులకు కుర్చీలను అందజేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు కృష్ణశేషు, సత్యశ్రీనివాస్, మార్టిన్ పాల్గొన్నారు.

కస్తూర్బా జయంతి వేడుకలు



నివాళులర్పిస్తున్న పీసీ రాయులు

తిరుపతి కల్చరల్: కస్తూర్బా కేంద్ర ట్రస్ట్, వైఎస్సార్ ప్రజా ప్రస్థానం సేవా ట్రస్ట్ సంయుక్తంగా గాంధీ రోడ్డులోని కార్యాలయంలో కస్తూర్బా జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ పీసీ.రాయులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. కార్యక్రమంలో ట్రస్ట్ డైరెక్టర్లు రుద్రరాజు శ్రీదేవి, రామచంద్రారెడ్డి, సభ్యులు లావణ్య, రామకృష్ణ, స్పందన, గణపతి, సుబ్రమణ్యం, లక్ష్మీపతి, మురళీకృష్ణ, దేవయాని, అపూర్వ, పీఎస్.సుబ్రమణ్యం పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన నూతన కార్యవర్గం

తిరుపతి లీగల్: తిరుపతి న్యాయవాదుల అసోసియేషన్‌కు కొత్తగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. తిరుపతి న్యాయవాదుల అసోసియేషన్ హాల్‌లో మంగళవారం సర్వసభ్య సమావేశం జరిగింది. గత ఏడాదికి సంబంధించిన జమా ఖర్చులను మాజీ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు దినకర్, మాజీ ప్రధాన కార్యదర్శి హరనాథనాయుడు చదివి వినిపించారు. రూ.7.7లక్షలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి నూతన అసోసియేషన్ కార్యవర్గ సభ్యులకు అందజేశారు. సీనియర్ న్యాయవాదులు రామనాథం, రాజగోపాల్, ఎంఎస్ మణి, కె.అజయ్‌కుమార్, వేణుగోపాల్, లక్ష్మీరెడ్డి తదితరులు ప్రసంగించారు. నూతన కార్యవర్గ అధ్యక్షుడు వెంకటకుమార్, ఉపాధ్యక్షుడు గోపిచంద్, ప్రధాన కార్యదర్శి మురళి, సంయుక్త కార్యదర్శి మధుసూదన్‌రావు, మహిళా సభ్యురాలు మల్లీశ్వరి, కోశాధికారి చంద్రమోహన్, గ్రంథాలయ కార్యదర్శి షణ్ముగం, ఇతర కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.

18న వాహనాల వేలంపాట

చిత్తూరు రూరల్: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఈనెల 18న పాత వాహనాల వేలంపాట నిర్వహిస్తున్నట్లు డీఎంఅండ్‌హెచ్‌ఓ ప్రకాశం తెలిపారు. మొత్తం 29 వాహనాలు వేలంలో పెట్టామన్నారు. ఆసక్తి గలవారు ఆన్‌లైన్‌లో రుసుం చెల్లించి పాటలో పాల్గొనవచ్చని ఆయన పేర్కొన్నారు.

నవతరానికి స్ఫూర్తిప్రదాత పూలే

- ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి
- ఘనంగా జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు
- నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, అధికారులు



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ సిపాయి, పోకల అశోక్, ఎస్వీయూ వీసీ రాజారెడ్డి

తిరుపతి కల్చరల్: సమాజంలోని అసమానతలను తొలగించిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావ్ పూలే అని ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి అన్నారు. బీసీ సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో జ్యోతిరావ్ పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తిరుపతి బాలాజీ కాలనీలోని పూలే విగ్రహం వద్ద కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, ఎమ్మెల్యే భూమన, ఎంపీ గురుమూర్తి, నగర మేయర్ శిరీష, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ, టీటీడీ బోర్డు సభ్యుడు పోకల అశోక్‌కుమార్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నవతరానికి పూలే స్ఫూర్తి ప్రదాత అని, ఆయన ఆశయ సాధనకు అందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ.. సమ సమాజ స్థాపనకు కృషి చేసిన మహనీయుడు పూలే అని అన్నారు. కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వ్యక్తి పూలే అని కొనియాడారు. అలాగే బీసీ, ఎస్టీ, ఎస్సీ సంఘాల నేతలు, వివిధ పార్టీల నేతలు నివాళులు అర్పించారు. ఎస్వీయూ వీసీ రాజారెడ్డి, ఎస్వీయూ పాలక మండలి సభ్యుడు మల్లారపు మధు, డిప్యూటీ మేయర్ భూమన అభినయరెడ్డి, బీసీ సంఘర్షణ సమితి నేతలు లక్ష్మయ్య, అక్కినపల్లి లక్ష్మయ్య, అశోక్‌సామ్రాట్ యాదవ్, కట్టమంచి చంద్రబాబు, గుండ్లూరు వెంకటరమణ, మస్తానమ్మ, సాకం ప్రభాకర్, కేశవులు, పి.అంజయ్య, సుబ్రమణ్యం, సీపీఎం నేతలు రాధాక్రిష్ణ, విశ్వనాథ్, సీపీఎం నేతలు నాగరాజు, లక్ష్మి, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

ఎస్పీడీసీఎల్ కార్యాలయంలో..

తిరుపతి రూరల్: ప్రతి ఒక్కరూ పూలే ఆశయ సాధనకు కృషి చేయాలని ఎస్పీడీసీఎల్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్ శివప్రసాదరెడ్డి కోరారు. ఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. సంస్థ ఉద్యోగులందరూ మహనీయుల ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటూ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. సీజీఎంలో వరకుమార్, ధర్మజ్ఞాని, అయుబ్ ఖాన్, చలపతి, జగదీష, మధుసూదన్ పాల్గొన్నారు.

చంద్రగిరి: పూలే ఆశయ సాధన కమిటీ ఆధ్వర్యంలో చంద్రగిరి బస్టాండ్ వద్ద పూలే చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వెంకటముని, చంద్రశేఖర్, సంగీత విశ్వనాథం, మస్తాన్, సీఎం కేశవులు, దొరస్వామి, తిలక్, నరేష్ కుమార్ నాయుడు, మునిరాజ్, లక్ష్మణరెడ్డి పాల్గొన్నారు.

పాకాల: స్థానిక అంబేడ్కర్ భవన్ వద్దనున్న పూలే విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నాయకులు, వివిధ సంఘాల నాయకులు పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. జెడ్పీటీసీ నంగా పద్మజారెడ్డి, ఎంపీపీ లోకనాథం, నంగా బాబురెడ్డి, రఘునాథ్, కపిలేశ్వర్‌రెడ్డి, భాస్కర్‌నాయుడు పాల్గొన్నారు.



డిప్యూటీ మేయర్ భూమన అభినయరెడ్డి



నివాళులర్పిస్తున్న కలెక్టర్ వెంకటరమణారెడ్డి



డీఎంహెచ్‌ఓ శ్రీహరి



ఎస్వీ మెడికల్ కళాశాలలో ప్రిన్సిపల్ చంద్రశేఖరన్



ఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో..



చంద్రగిరిలో పూలే ఆశయ సాధన కమిటీ



పాకాలలో జెడ్పీటీసీ సభ్యురాలు పద్మజారెడ్డి

భవిష్యత్తు చెప్పకునేలా అభివృద్ధి

-ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి

తిరుపతి తుడా: భవిష్యత్తు తరాలు చెప్పుకునేలా తిరుపతి నగర అభివృద్ధిని చిత్తశుద్ధితో చేపట్టినట్లు ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి తెలిపారు. గాంధీ కూడలి నుంచి గంగమ్మ ఆలయం రోడ్డు మీదుగా తుడా కూడలి వరకు మాస్టర్ ప్లాన్ రోడ్డు అభివృద్ధి పనులను మంగళవారం మేయర్ శిరీష, కమిషనర్ హరిత లతో కలిసి పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మనం చేసే పనులు భవిష్యత్తు తరాలకు గుర్తుగా మిగిలిపోవాలన్నారు. గొప్ప సంకల్పంతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. గంగమ్మ ఆలయ వీధి మాస్టర్ రోడ్డు, కొర్లగుంట మాస్టర్ రోడ్డు విస్తరణ జరుగుతుందని ఎవరు ఊహించి ఉండరన్నారు. స్థానికుల విజ్ఞప్తి మేరకు, ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని ఈ రోడ్లను అభివృద్ధి చేసేందుకు కౌన్సిల్ ఏకగ్రీవంగా ముందుకు వచ్చిందన్నారు. అలానే బాలాజీ కాలనీ కూడలి, టౌన్ క్లబ్ కూడలి, కోర్టు వీధి వంటి రద్దీ ప్రాంతాల్లో ఫ్రీ లెఫ్టులు, రోడ్డు విస్తరణ పనులు చేపట్టామన్నారు. నగరానికి సరైన రోడ్లు లేకపోవడమే ట్రాఫిక్ రద్దీకి ప్రధాన కారణమన్నారు. అదనపు కమిషనర్ సునీత, ఎంఈ చంద్రశేఖర్, డీఈ దేవిక, ఏసీపీ బాలసుబ్రమణ్యం, కార్పొరేటర్లు ఆరణి సంధ్య, కోటేశ్వరమ్మ, ప్రవల్లిక రెడ్డి, దూది కుమారి, దొడ్డా రెడ్డి సిద్ధారెడ్డి, టౌన్ బ్యాంక్ మాజీ చైర్మన్ వెంకటేశులు, గంగమ్మ గుడి మాజీ చైర్మన్ చింతా ధరణి కుమార్ యాదవ్ ఉన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

తిరుపతి కల్చరల్: భవానినగర్‌లోని మదర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఐతేపల్లి గ్రామంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆస్పత్రి అధినేత మదన్‌మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఐతేపల్లె గ్రామస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అభివృద్ధికి అగ్రతాంబూలం

- 50 డివిజన్లల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట
- ఎమ్మార్‌పల్లి కూడలి, మహిళా వర్సిటీ రోడ్డు కలుపుతూ స్మార్ట్‌రోడ్డు
- నగర మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత



సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే భూమన, మేయర్ శిరీష, హాజరైన కార్పొరేటర్లు

తిరుపతి తుడా: తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ నగర సమూలాభివృద్ధికి అగ్రతాంబూలం ఇచ్చింది. నగరానికి కనెక్టివిటీ పెంచడం, నగర విస్తరణకు అవసరమైన మాస్టర్‌ప్లాన్ రోడ్లు తుది దశకు చేరుకోవడంతో నగరంలో మౌలిక వసతుల కల్పనకు కౌన్సిల్ నడుం బిగించింది. కార్పొరేషన్ పరిధిలోని 50 డివిజన్‌లలో సీసీ రోడ్లు, యూడీఎస్, వాటర్ సరఫరా కొత్తలైన్లు, మురుగుకాలువల నిర్మాణానికి పెద్దపీట వేస్తూ కౌన్సిల్ ఏకగ్రీవ ఆమోదం తెలిపింది. నగర మేయర్ డాక్టర్ శిరీష అధ్యక్షతన ఎస్వీయూ సెనేట్ హాల్‌లో మంగళవారం సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. 104 అంశాలను కౌన్సిల్ ముందు ఉంచగా సుదీర్ఘంగా చర్చించి వాటికి ఆమోదముద్ర వేశారు. ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. కమిషనర్ హరిత అజెండాలోని అంశాలను కౌన్సిల్ ముందు ఉంచారు. కౌన్సిల్‌లోని ఒక్కో అంశాన్ని సెక్రటరీ రాధిక చదివి వినిపించగా కార్పొరేటర్లు ఏకగ్రీవంగా మద్దతు ఇచ్చారు.

రూ.42.50 కోట్లతో అభివృద్ధి పనులు

కార్పొరేటర్ల విజ్ఞప్తుల మేరకు రూ.42.50 కోట్ల అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపినట్టు నగర మేయర్ శిరీష తెలిపారు. ఇందులో శెట్టిపల్లి అభివృద్ధికి రూ.2 కోట్లు కేటాయించినట్టు చెప్పారు. ప్రతి వార్డుకు సుమారు రూ. కోటి వరకు నిధులను కేటాయించి అభివృద్ధి చేయనున్నట్టు తెలిపారు.

సమ్మర్‌యాక్షన్ ప్లాన్

వేసవిని దృష్టిలో ఉంచుకుని సమ్మర్‌యాక్షన్ ప్లాన్ అమలు చేయనున్నట్లు కమిషనర్ హరిత తెలిపారు. తాగునీటికి ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు చేపడుతామని చెప్పారు. అవసరమైన బోర్లు వేయించడం, విద్యుత్ సరఫరా అంతరాయమున్న సమయాల్లో నీటి నిల్వలు చేసుకోవడం, నీటి సరఫరా సమయాన్ని స్థానిక ప్రజలకు ముందస్తు సమాచారం ఇవ్వడం వంటివి చేపడుతామన్నారు.

స్మార్ట్ రోడ్డుగా అభివృద్ధి

ఎమ్మార్‌పల్లి కూడలి–ముమ్మారెడ్డి కాంప్లెక్స్ నుంచి సీతమ్మ భూములు మీదుగా మునిరెడ్డి ఆర్చి వరకు నిర్మించే మాస్టర్‌ప్లాన్ రోడ్డును స్మార్ట్ రోడ్డుగా అభివృద్ధి చేయనున్నట్లు డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ తెలిపారు. 80 అడుగుల వెడల్పుతో నిర్మించే ఈ రోడ్డును అత్యంత సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు. డివైడర్, విద్యుత్ వెలుగులు, పచ్చని మొక్కలతో నిర్మించనున్నట్టు చెప్పారు. ఇందుకోసం రూ.1.86 కోట్లు వెచ్చించనున్నట్లు చెప్పారు. అలానే పైరోడ్డు కొనసాగింపుగా మునిరెడ్డి ఆర్చి నుంచి మహిళా వర్సిటీని కలిపే రోడ్డు అభివృద్ధికి రూ.1.72 కోట్లకు కౌన్సిల్ ఆమోదం తెలిపిందన్నారు. 14 మాస్టర్‌ప్లాన్ రోడ్లతో పాటు నగరంలో అనేక ఫ్రీలెఫ్ట్‌లను అభివృద్ధి చేస్తున్నామన్నారు. డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ, స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు ఎస్‌కే బాబు గంగమ్మ ఆలయ పునఃనిర్మాణానికి నడుం బిగించిన ఎమ్మెల్యే భూమనను అభినందిస్తూ తీర్మానానికి ప్రతిపాదించగా కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది.

ముస్లింలకు డ్రైఫ్రూట్స్ పంపిణీ

తిరుపతి కల్చరల్: రంజాన్‌ను పురస్కరించుకుని లయన్స్ క్లబ్ ఆఫ్ తిరుపతి సెవెన్ హిల్స్ ఆధ్వర్యంలో మంగళవారం ముస్లింలకు డ్రైఫ్రూట్స్, స్వీట్లు పంపిణీ చేశారు. నెహ్రూనగర్ మసీదులో 200 మందికి రంజాన్ ఉపవాస దీక్ష సందర్భంగా పౌష్టికాహారమైన డ్రై ఫ్రూట్స్‌ను అందజేశారు. క్లబ్ అధ్యక్షుడు ఆర్కాట్ కృష్ణప్రసాద్, సినీ నటుడు తిరుపతి దొరై, లయన్స్ క్లబ్ కార్యదర్శి జగన్నాథం, కోలాలక్ష్మీపతి, రామారావు, లక్ష్మి, సూరి పాల్గొన్నారు.



ముస్లింలకు డ్రైఫ్రూట్స్ అందజేస్తున్న క్లబ్ ప్రతినిధులు

బుచ్చినాయుడుకండ్రిగ తహసీల్దార్‌గా సుబ్రమణ్యం

బుచ్చినాయుడుకండ్రిగ: తహసీల్దారుగా టీవీ సుబ్రమణ్యంను నియమిస్తూ మంగళవారం కలెక్టరేట్ నుంచి ఉత్తర్వులు అందాయి. ఇక్కడ పనిచేస్తున్న చంద్రశేఖర్‌నాయుడు డిప్యూటీ కలెక్టరుగా ఉద్యోగోన్నతిపై చిత్తూరుకు వెళ్లారు. ఆయన స్థానంలో సుబ్రమణ్యం నియమితులయ్యారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు



జాతీయ రహదారిని పరిశీలిస్తున్న అధికారులు

చంద్రగిరి: రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో సుమారు 8 మంది వరకు మృత్యువాత పడ్డారు. ఈ క్రమంలో రోడ్డు ప్రమాదాలపై మంగళవారం అధికారులు ఆరా తీశారు. చంద్రగిరి సీఐ ఓబులేసు, డీటీఓ సీతారామిరెడ్డి, జాతీయ రహదారి టెక్నికల్ మేనేజర్ వెంకటేశ్వర్లు, ఎంవీఐ శ్రీనివాసులు జాతీయ రహదారిని పరిశీలించారు. సీ.మల్లవరం, తొండవాడ, చంద్రగిరి సూర్ జంక్షన్, ఐతేపల్లి, క్యాండర్ పాఠశాల సమీపం, ముంగిలిపట్టు, బోడంబావి, కల్‌రోడ్డుపల్లి, పనపాకం, టోల్‌గేట్ సింగల్‌రోడ్డు ప్రాంతాల్లో అధికంగా రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నట్లు గుర్తించారు. ప్రధానంగా పనపాకం దాటిన తర్వాత రహదారి పనులు ఆగిపోవడంతో 10 మంది వరకు మృత్యువాత పడ్డారు. అదే విధంగా బోడంబావి వద్ద ఒకే ప్రమాదంలో 5 మంది దుర్మరణం చెందడంతో పాటు వివిధ ప్రమాదాల్లో మరో 5 మంది మృతి చెందారని తెలిపారు. ఆయా ప్రాంతాల్లో ప్రమాదాల నివారణ కోసం ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు సీఐ తెలిపారు. పోలీసు, జాతీయ రహదారి, రవాణా శాఖ సంయుక్తంగా రోడ్డు ప్రమాదాల నివారణకు సూచక బోర్డులు, ప్రమాదకర మలుపులను గుర్తించామన్నారు. త్వరలోనే ఉన్నతాధికారుల ఆదేశాలతో తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

బడుగుల ఆశాజ్యోతి పూలే

- తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ గౌరీ శంకర్

తిరుపతి కల్చరల్: బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావ్ పూలే అని తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్ అన్నారు. టీటీడీ ఆధ్వర్యంలో మంగళవారం మహతి కళాక్షేత్రంలో జ్యోతిరావ్ పూలే 196వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడారు. మహారాష్ట్రలో మధ్య తరగతి కుటుంబంలో జన్మించిన పూలే అణగారిన వర్గాల ఎదుగుదలకు విద్య సరైన ఆయుధమని భావించి పాఠశాలలు నెలకొల్పారని, స్త్రీ విద్యను ప్రోత్సహించారని తెలిపారు. అన్ని వర్గాల వారికి విద్య, ఉపాధి, రాజకీయాల్లో సమాన అవకాశాలు కల్పించేందుకు కృషి చేశారని తెలిపారు. కాకినాడకు చెందిన జర్నలిజం అధ్యాపకుడు శ్రీనివాస్ మాట్లాడుతూ.. పూలే సామాజిక విప్లవ కారుడిగా అవతరించి బలహీనవర్గాల అభ్యున్నతికి కృషి చేశారని తెలిపారు. మాజీ ఐఆర్‌ఎస్ అధికారిణి ప్రీతిహరిత్ మాట్లాడుతూ..పూలే దంపతులు సమాజం కోసం తమ జీవితాన్ని త్యాగం చేశారని పేర్కొన్నారు. తన భార్య సావిత్రి బాయికి విద్యాబుద్ధులు నేర్పించి మొదటి ఉపాధ్యాయురాలిగా చరిత్రలో నిలిచిపోయేలా చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో టీటీడీ డిప్యూటీ ఈఓలు స్నేహలత, లోకనాథం, ఆనందరాజు, జగదీశ్వరి, అశ్విని ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ కుసుమకుమారి, ఈఈ మనోహరం పాల్గొన్నారు.



జ్యోతిరావ్ పూలేకు నివాళులర్పిస్తున్న అతిథులు, నిర్వాహకులు

నేతన్నలకు 90 శాతం సబ్సిడీతో రుణాలు

నారాయణవనం: సంప్రదాయ చేనేత వృత్తిని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వ పథకంతో 90 శాతం సబ్సిడీ రుణాలు ఇస్తున్నట్టు డీఆర్‌డీఏ పీడీ జ్యోతి అన్నారు. మంగళవారం సొరకాయలస్వామి ఆలయ ప్రాంగణంలో చేనేత కార్మికులతో సమావేశం నిర్వహించారు. కార్మికుల స్థాయి నుంచి సొంత పెట్టుబడులతో వస్త్ర ఉత్పత్తిదారులుగా ఎదగడానికి కేంద్ర ప్రభుత్వం స్ఫూర్తి పేరిట సబ్సిడీ రుణాలను ఇస్తోందన్నారు. 90 శాతం సబ్సిడీని కేంద్రం భరిస్తే, కేవలం 10 శాతం రుణాన్ని లబ్ధిదారులు నెలవారీ కంతులతో బ్యాంకులకు చెల్లిస్తే సరిపోతుందన్నారు.

'జగనన్నే మా భవిష్యత్తు'కు విశేష స్పందన

తిరుపతి తుడా: తిరుపతి నగరంలో ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి ఆధ్వర్యంలో మేయర్ శిరీష, డిప్యూటీ మేయర్లు భూమన అభినయ్, ముద్రనారాయణతో పాటు 50 డివిజన్లల్లో కార్పొరేటర్లు, వార్డు కన్వీనర్లు జగనన్నే మా భవిష్యత్.. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం నగరంలోని పలు ప్రాంతాల్లో కార్పొరేటర్లు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ ఫలాలు, నగరంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. సంక్షేమ ఫలాలను, నగర అభివృద్ధికి మద్దతు ఇస్తూ ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మద్దతు తెలిపారు. ఇష్టంగా జగనన్నే మా భవిష్యత్ స్టిక్కర్లను అంటించుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో కార్పొరేటర్ తాళ్లూరు రత్నప్రసాద్, నాయకులు చేజర్ల మురళి, సచివాలయ కన్వీనర్లు హేమంత్ కుమార్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్ రెడ్డి, విజయకుమార్, మునస్వామి పాల్గొన్నారు.

రామచంద్రాపురం: వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ ఢిల్లీ భానుకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో పాత కండులవారిల్లె పంచాయతీ పూజావారిపల్లి గ్రామంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.



తిరుపతి17వ డివిజన్‌లో ఇంటికి స్టిక్కర్ అంటిస్తున్న కార్పొరేటర్ తాళ్లూరు రత్నప్రసాద్

చంద్రగిరి: మండల పరిధిలోని తొండవాడ గ్రామంలో నరసింగాపురం సింగల్ విండో అధ్యక్షుడు మల్లం చంద్రమౌళి రెడ్డి, సర్పంచ్ దీపికా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి యువ నాయకుడు చెవిరెడ్డి హర్షిత్ హాజరయ్యారు. తొలుత గ్రామంలోని శ్రీవరసిద్ధి వినాయక స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం ఆయన ఇంటింటికి తిరుగుతూ జగనన్న సంక్షేమ పథకాలను వివరించారు. వారి సమ్మతితో నా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్‌ను అంటించారు. ఆయన మాట్లాడుతూ.. 2019 ఎన్నికల సమయంలో రావాలి జగన్ కావాలి జగన్ నినాదం ఏ స్థాయిలో ప్రజలను ప్రభావితం చేసిందో, నేడు నువ్వే మా నమ్మకం జగన్ కార్యక్రమం కూడా ప్రజలను కదలిస్తోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా సీఎం జగన్ కృషి చేస్తున్నారన్నారు. మల్లం చంద్రమౌళిరెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి, సచివాలయ, కేశవులు, పసల నాగరాజు, దేవారెడ్డి, కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, చంద్రగిరి సర్పంచ్ ముదికుప్పం రూప, కోలా అనిల్, మస్తాన్, చంద్రశేఖర్ రెడ్డి, విరుపాక్షి శంకర్ రెడ్డి, సుజిత్ పాల్గొన్నారు.

భాకరాపేట: చిన్నగొట్టిగల్లు మండలం జంగావాండ్లపల్లె పంచాయతీలో డీసీఎంఎస్ చైర్మన్ సహదేవరెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. వైస్ ఎంపీపీ దామోదరరెడ్డి, సర్పంచ్ సింహాల విమల మోహన, పార్టీ మండల అధ్యక్షుడు కొండా రెడ్డి, గృహసారథుల కన్వీనర్ ఖదీర్ అహ్మద్ పాల్గొన్నారు.



తొండవాడలో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి



రామచంద్రాపురంలో జెడ్పీటీసీ సభ్యుడు భాను



చిన్నగొట్టిగల్లులో డీసీఎంఎస్ చైర్మన్ సహదేవరెడ్డి